క్లుప్తంగా

ఎస్సీ సెల్ నాయకుల ప్రచారం



నింబగల్లు వద్ద పొలాల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు పలకాలని కోరుతున్న ఎస్సీ సెల్ నాయకులు

ఉరవకొండ: వైఎస్సార్‌సీపీ మరోసారి అధికారం చేపడితేనే బడుగు, బలహీన వర్గాలు మరింత అభివృద్ధి చెందుతారని ఎస్సీ సెల్ నాయకులు వెలిగొండ ఓబన్న, రాకెట్ల ఓబయ్య, ఇంద్రావతి సుంకన్న, మూలగిరిపల్లి బసవరాజులు, నింబగల్లు హనుమప్ప అన్నారు. శుక్రవారం నింబగల్లు, పెద్దముష్టూరు గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో మూలగిరిపల్లి రామాంజనేయులు, పెద్దముష్టూరు గోవిందు, శ్యామ్, విజయ్, మంజు పాల్గొన్నారు.

సంక్షేమ సారథి జగనన్న



భైరసముద్రంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న చందనశివాజీ

బ్రహ్మసముద్రం : సంక్షేమ సారథి జగనన్న అని వైఎస్సార్‌సీపీ నాయకురాలు చందన శివాజీ అన్నారు. శుక్రవారం మండలంలోని భైరసముద్రం, చెలిమేపల్లి గ్రామాల్లోని ఎస్సీ కాలనీల్లో ఇంటింటా ప్రచారం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందించి, వారి అభ్యున్నతికి కృషి చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మాజీ సర్పంచ్ ప్రసాద్, ఏసేప్, జానీ, వన్నూర్ స్వామి పాల్గొన్నారు.

ఇన్‌పుట్ సబ్సిడీ విడుదలపై హర్షం



కొనకొండ్లలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం

వజ్రకరూరు: మండలంలోని కొనకొండ్లలో ఇన్‌పుట్ సబ్సిడీ విడుదలపై రైతులు, వైఎస్సార్‌సీపీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం సంబరాలు చేసుకున్నారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచు దాసరిగోవిందు, యువజన విభాగం కార్యదర్శి రంగనాథ్‌యాదవ్, బీసీ సెల్ నాయకుడు చైతన్యకుమార్, సచివాలయ కన్వీనర్ వడ్డే లింగరాజు, కిసాన్ సెల్ నాయకుడు శివశంకర్, సీనియర్ నాయకులు బోయ గోవిందు, బోయ కిష్టప్ప, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వీరభద్రస్వామి రథోత్సవ వేడుకలు ప్రారంభం



పూజలందుకున్న తట్రకల్లు భద్రకాళి సమేత వీరభద్రస్వామి

వజ్రకరూరు: మండలంలోని తట్రకల్లులో వెలసిన భద్రకాళిసమేత వీరభద్రస్వామి రథోత్సవం శుక్రవారం ప్రారంభమైంది. ఉదయం గణపతిపూజ, రక్షాబంధన, ఉమామహేశ్వర కలశస్థాపన, రుద్రాభిషేకం, తీర్థ ప్రసాద వినియోగం, మంగళహారతి పూజలు జరిగాయి. 9న రుద్రాభిషేకం, గంగపూజ, అన్నదానం, తీర్థప్రసాద వినియోగం జరుగుతుంది. 10న రుద్రాభిషేకం, కల్యాణోత్సవం, అదేరోజు రథోత్సవం జరుగుతుందని అర్చకుడు రాఘవేంద్రస్వామి తెలిపారు.

వైభవంగా వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణోత్సవం



కల్యాణోత్సవానికి ముస్తాబైన గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి

ఉరవకొండ: స్థానిక మల్లేశ్వర స్వామి ఆలయం వద్ద కొలువుదీరిన వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం స్వామికి విశేషపూజలు, అభిషేకాలు జరిగాయి. ఉదయం 10 గంటలకు వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య గోవిందమాంబ, వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణోత్సవం జరిగింది.

శివనామస్మరణతో మార్మోగిన శైవక్షేత్రాలు



ఉరవకొండ గవిమఠంలో వెలసిన గవిసిద్ధేశ్వరుడు



బెళుగుప్పలో మరకతలింగ రామేశ్వరస్వామి



రాయదుర్గంలోని కోటలో వెలసిన స్వయంభూ జంబుకేశ్వరస్వామి



కణేకల్లులో అలంకరణలో చిక్కణ్ణేశ్వరస్వామి



శెట్టూరు మండలం లక్ష్మంపల్లిలో పూజలందుకున్న శివుడు



కంబదూరులో ప్రత్యేక అలంకరణలో మల్లేశ్వరస్వామి

రాయదుర్గంటౌన్/కణేకల్లు/రాయదుర్గంరూరల్/గుమ్మఘట్ట/బొమ్మనహాళ్/ఉరవకొండ/వజ్రకరూరు/కూడేరు/బెళుగుప్ప/శెట్టూరు/: రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లోని శివాలయాల్లో మహాశివరాత్రిని పురస్కరించుకొని శుక్రవారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఉరవకొండలో ప్రసిద్ధిగాంచిన మల్లేశ్వరస్వామి, గవిమఠం గవిసిద్ధేశ్వరస్వామి, కొండపై వెలసిన బడేస్వామి, పెద్దముష్టూరులోని సిద్ధేశ్వరస్వామి ఆలయాల్లో శివరాత్రి వేడుకలు జరిగాయి. **వజ్రకరూరు** వజ్రకరూరు భోగేశ్వరస్వామి,నగరేశ్వర స్వామి, రామేశ్వరస్వామి ఆలయాల్లో పూజలు, రుద్రాభిషేకం, అర్చనలు చేశారు. గూళ్యపాళ్యం గురుదేవా ఆశ్రమం, కొనకొండ్ల చాయామల్లేశ్వరస్వామికి పూజలు చేశారు.

రాయదుర్గం మండలం చదంగొల్లలదొడ్డి సమీపంలో గుట్ట (లింగాలబండ)పై వెలిసిన పశుపతినాథుడి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు జరిగాయి. 74 ఉడేగోళంలో వెలిసిన మద్దానేశ్వర స్వామి ఆలయంలోనూ భక్తులు, భజనలు, ప్రత్యేక పూజలు చేశారు. **రాయదుర్గం** పట్టణంలోని కోటలోని స్వంభూ జంబుకేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. హటకేశ్వర స్వామి, నీలకంఠేశ్వరస్వామి, మార్కెండేయస్వామి, చన్నవీరస్వామి, చంద్రమౌళేశ్వరస్వామి, బీటీపీ రోడ్డులోని బసవేశ్వరస్వామి, బెల్లం మల్లప్పస్వామి, నేతాజీ రోడ్డులోని రామలింగేశ్వరస్వామి, రాజవిద్యాశ్రమంలోని పాదరసలింగం, కోటలో వెలసిన నగరేశ్వరస్వామి, ఓబుళాచారీ రోడ్డులోని రేవణ సిద్ధేశ్వర స్వామి ఆలయాల్లో పూజలు చేశారు.

కణేకల్లు: మండల కేంద్రంలోని చిక్కణ్ణేశ్వరస్వామి, స్వయంభేశ్వరస్వామి, సిద్ధేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహిళలు ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించి, మొక్కులు తీర్చుకున్నారు. 43 ఉడేగోళం ఈశ్వరాలయం, మాల్యంలో కల్లేశ్వరస్వామి ఆలయాల్లో పూజలు చేశారు.

కూడేరులో శివపార్వతుల స్వయంభు జోడు లింగాల సంగమేశ్వర ఆలయానికి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. ఆలయ పురోహితులు జోడు లింగాలకు క్షీరాభిషేకం, రుద్రాభిషేకం నిర్వహించారు. సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ ఏపీ వైస్ ఛాన్సలర్ ఏఎస్ఏ కోరి, ఏఆర్ డీఎస్పీ మునిరాజ దర్శించుకున్నారు.

గుమ్మఘట్ట మండల వ్యాప్తంగా శివాలయాల్లో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామికి కుంకుమార్చన, బిల్వార్చన, ఆకుపూజ, పంచామృతాభిషేకం, మహామంగళారతి పూజలు చేశారు.

బెళుగుప్ప శ్రీరామేశ్వరాలయంలో పార్వతీపరమేశ్వరుల కల్యాణోత్సవాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలతో గ్రామోత్సవం నిర్వహించారు. రాత్రికి మరకతలింగస్వామికి లింగోద్భవ అభిషేకాల ఏకదశవార రుద్రాభిషేకం నిర్వహించారు. స్థానిక శ్రీమంజునాథ ఆలయం,



కంబదూరులో మల్లేశ్వరాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



రాయదుర్గం మండలం చదం గొల్లలదొడ్డిలో పశుపతినాథుడు

విరుపాక్షేశ్వరస్వామి మఠం, బూదిగుమ్మ సిద్ధేశ్వరాలయం, తగ్గుపర్తి ఉమామహేశ్వరాలయం, నక్కలపల్లి, రామసాగరం, దుద్దేకుంట, శీర్పి, ఎర్రగుడి, గంగవరం, విరుపాపల్లి శివాలయాల్లో పూజలు జరిగాయి.

శెట్టూరు: మండలంలోని శెట్టూరు, లక్ష్మంపల్లి, అయ్యగార్లపల్లి, కనుకూరు, ములకలేడు, తిప్పనపల్లి, అనుంపల్లి, చిన్నంపల్లి గ్రామాల్లోని శివాలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. **బొమ్మనహాళ్** మండలంలోని శివాలయాల్లో భక్తిశ్రద్ధలతో పూజలు జరిగాయి. నేమకల్లు కొండలో వెలసిన ఈశ్వరుడికి గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. బొమ్మనహాళ్, కల్‌హోళ, నేమకల్లు, కురువళ్లి, ఉద్దేహాళ్, లింగదహాళ్, గోవిందవాడ , దర్గాహొన్నూరు, గోనేహాళ్ కాశీవిశ్వేశ్వరాలయం, గోవిందవాడ ఎణ్ణెరంగనాథేశ్వరాలయం, ఉద్దేహాళ్ శివాలయం తదితర ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. **కంబదూరులోని** మల్లేశ్వరస్వామి ఆలయంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగాయి. స్వామికి స్వస్తి పుణ్యావాచనములు, గణపతి పూజ, మహాన్యాస పూర్వక ఏకాదశవార రుద్రాభిషేకం, పంచగవ్య వ్యాస మేళన, శివ సహస్ర నామార్చన, బిల్వ అష్టోత్తర పూజలు జరిగాయి.

వజ్రకరూరు మండలంలోని జరుట్లరాంపురంలో జరుట్ల రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. శనివారం సాయంత్రం స్వామి రథోత్సవం నిర్వహించనున్నట్లు ఈఓ అంగడాల కృష్ణయ్య తెలిపారు. 10న వసంతోత్సవం ఉంటుందన్నారు.



అలంకరణలో జరుట్ల రామలింగేశ్వరస్వామి



కలుగోడులో ప్రత్యేక పూజలందుకున్న ఈశ్వరుడు



కూడేరు: ప్రత్యేక అలంకరణలో జోడు లింగాలు



శెట్టూరులో పూజలందుకున్న చంద్రమౌళీశ్వరస్వామి



ఉద్దేహాళ్‌లో ఈశ్వరుడికి పూజలు చేసుకుంటున్న భక్తులు

జగనన్న పాలనలోనే రోడ్లకు మహర్దశ



కూడేరు: సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి, ఎమ్మెల్యే శంకరనారాయణ

- ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

కూడేరు: వైఎస్సార్ సీపీ అధికారంలోకొచ్చాక గ్రామీణ ప్రాంత రోడ్లకు మహర్దశ కలిగిందని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి , అనంతపురం పార్లమెంట్ సమన్వయకర్త శంకర నారాయణ అన్నారు. పి.నారాయణపురంలో దళితవాడకు సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ఉపాధి హామీ నిధుల కింద రూ.70 లక్షలు మంజూరయ్యాయి. శుక్రవారం వారు సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ టీడీపీ పాలనలో రోడ్లన్నీ అధ్వానంగా మారి, వాహనదారులు, పాదచారులు ఇబ్బంది పడేవారన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గ్రామీణ ప్రాంత రోడ్లకు పెద్ద పీట వేశారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నారాయణ రెడ్డి, సర్పంచులు హనుమంత రెడ్డి, ఓబుళమ్మ, రంగారెడ్డి, అగ్రి అడ్వైజరీ మండల అధ్యక్షురాలు నిర్మలమ్మ, వైస్ ఎంపీపీ సుబ్బమ్మ, పార్టీ మండల కన్వీనర్ రామచంద్రా రెడ్డి, నేతలు తుప్పటి హరీష్, మాధవ రెడ్డి, సిద్ధారెడ్డి, శంకరయ్య, నరేష్, చంద్రశేఖర్, ఎర్రిస్వామి, శ్రీధర్, మాజీ ఎంపీటీసీ రామాంజనేయులు, మర్రిస్వామి, ఆదినారాయణ, శివరావు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ శ్రీధర్‌కు పరామర్శ

కూడేరు: మండలంలోని పి.నారాయణపురానికి చెందిన మాజీ సర్పంచ్ శ్రీధర్ భార్య ఇటీవల మృతి చెందింది. శుక్రవారం నియోజకవర్గ సమన్వయ కర్త విశ్వేశ్వరరెడ్డి, అనంతపురం పార్లమెంట్ సమన్వయ కర్త శంకర నారాయణలు శ్రీధర్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఎంపీపీ నారాయణ రెడ్డి, సర్పంచ్ హనుమంత రెడ్డి, నాయకులు ఉన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి కొనసాగుతున్న వలసలు



పార్టీలో చేరిన వారితో మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం(డి హీరేహాళ్): డీ హీరేహాళ్ మండలంలోని టీడీపీ కంచుకోటగా చెప్పుకునే మురడిలో ఆ పార్టీకి బిగ్‌షాక్ తగిలింది. సరిగ్గా నాలుగు రోజుల క్రితం 20 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరగా, తాజాగా శనివారం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి సమక్షంలో టీడీపీ నాయకుడు గొల్ల నాగరాజు ఆధ్వర్యంలో ఆ కాలనీవాసులు మొత్తం పార్టీలో చేరారు. సుమారు 30 ఉమ్మడి కుటుంబాలు వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. పార్టీలో చేరిన గొల్ల నాగరాజు, కరినాగ, ముద్దప్ప, గొల్ల కిష్టప్ప, జీ బడప్ప, జీ అంజినమ్మ, మారుతి, యల్లప్పగారి రామాంజి, కంబన్నగారి శంకరప్ప, కే నాగరాజు, కే వన్నూర్‌స్వామి, కే శివన్న, కే తిప్పేస్వామి, కే ఉచ్చప్ప, కే తిప్పమ్మ, సునితమ్మ, కళావతి, ప్రభావతి, గీతమ్మ, జీ శివబజ్జి, చిత్తక్క, చంద్రమ్మ, చిన్న చిత్తక్క, జీ లీలావతి, వారి అనుచరులకు మెట్టు గోవిందరెడ్డి పార్టీ కండువాలు కప్పి, ఆహ్వానించారు.

వైఎస్సార్‌సీపీదే భవిష్యత్..

ఆలయ కమిటీ చైర్మన్ పద్మనాభరెడ్డి స్వగృహంలో సర్పంచు గంగప్ప అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మెట్టు మాట్లాడారు. మురడిలో వారం వ్యవధిలోనే సుమారు 50 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరడం సంతోషానిచ్చిందన్నారు. భవిష్యత్తులో వలసలు పెరిగే అవకాశం ఉందన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానని భరోసా కల్పించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లాంటి సంక్షేమ పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు.



పార్టీలోకి చేర్చుకుంటున్న సమన్వయకర్త మెట్టు

భవిష్యత్తు కలిగిన పార్టీ వైఎస్సార్‌సీపీ మాత్రమేనన్నారు. టీడీపీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు కేవలం రాజకీయాల్లో సంపద కోసమే రాయదుర్గానికి వలస వచ్చాడని, అలాంటి జిత్తుల మారి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డి, స్టీరింగ్ కమిటీ సభ్యుడు రవీంద్రనాథ్‌రెడ్డి, మైనార్టీ నాయకుడు రహంతుల్లా, కోకూర్తి జయరామిరెడ్డి, కల్యం సర్పంచ్ నాగరాజు, సురేష్, స్థానిక నాయకులు మురళీ మోహన్‌రెడ్డి, మహేష్‌బాబు, గంగిరెడ్డి, గోపాల్‌రెడ్డి, పాలాక్షిరెడ్డి, శంకరప్ప, జయరామ, హనుమంత రాయుడు, వాల్మీకి జయరామ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడు మృతి : గొడిశెలపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు మూలింటి ఈశ్వర్ రెడ్డి (55) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలియగానే సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి అక్కడికి చేరుకొని మృతదేహానికి పూలమాలువేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం



మాట్లాడుతున్న ఎంపీ తలారి రంగయ్య

బ్రహ్మసముద్రం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారని కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త, ఎంపీ తలారి రంగయ్య అన్నారు. శుక్రవారం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ముప్పలకుంటలో నూతనంగా నిర్మించనున్న కమ్యూనిటీ భవనం నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం పిల్లలపల్లిలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం , వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను ప్రారంభించారు.

వైఎస్సార్‌సీపీని మరోమారు ఆశీర్వదించాలి..

ఎంపీ రంగయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా ఏ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా పేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. గ్రామస్థాయిలోనే పాలన అందిస్తున్నారన్నారు. ప్రజలు, రైతుల కోసం సచివాలయ వ్యవస్థ తీసుకొచ్చారని, ఆర్‌బీకేలను ఏర్పాటు చేశారన్నారు. డాక్టర్ వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ లు ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ప్రభావతి, ఎంపీడీఓ దాసానాయక్ , ఈఓఆర్డీ వెంకట్‌నాయుడు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి , ఎంపీపీలు కంభం చంద్రశేఖర్‌రెడ్డి, మారుతమ్మ , ఏడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ రామాంజనేయులు , మండల కన్వీనర్ బసవరాజు, నాయకులు అశోక్ రెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, సర్పంచులు పూజ, గోవిందప్ప, మమత, ఆదినారాయణ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నరసింహ , నాయకులు దొణస్వామి, గోళ్ల సూరి, గంగాధరప్ప, పాబండ్ల చంద్రశేఖర్ రెడ్డి, ఎరడికెర ఎర్రిస్వామి, నజీర్, గంగాధర , అంజీ , అధికారులు డీఈ రాజన్న , వైద్యాధికారి రాజేష్, జేఈ విజయ్ కృష్ణ , సచివాలయ సిబ్బంది , వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనుల పరిశీలన

బ్రహ్మసముద్రం: కళ్యాణదుర్గం నుంచి బొమ్మగానీపల్లి , రాయలదొడ్డి తదితర గ్రామాల కు వెళ్లే రహదారి మరమ్మతు పనులను ఎంపీ నిధులతో చేయిస్తున్నారు. శుక్రవారం ఎంపీ తలారి రంగయ్య రోడ్డు మరమ్మతు పనులను పరిశీలించారు.

మంత్రి పర్యటనకు సర్వం సిద్ధం

- నేడు పది వేలమందితో ఆత్మీయ సమావేశం

రాయదుర్గం: పట్టణంలో శనివారం ఉదయం 10 గంటలకు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటించనున్నారు. వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొని, పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎన్నికల సంగ్రామంపై దిశానిర్దేశం చేయనున్నారు. దీంతో ఏర్పాట్లు చురుగ్గా సాగాయి. అర్బన్‌తో పాటు డీ హీరేహాళ్, కణేకల్లు, బొమ్మనహాళ్, గుమ్మఘట్ట, రాయదుర్గం మండలాల నుంచి సుమారు 10 నుంచి 12 వేల మంది సభకు హాజరయ్యేలా కార్యాచరణ చేపట్టారు. ఈ నేపథ్యంలో మినీ సిద్ధం సభను తలపించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. నాయకులు, కార్యకర్తలు వాహనాల్లో వినాయక సర్కిల్ మీదుగా మెట్టు నివాసం వద్ద ఏర్పాటు చేసిన సభావేదిక వద్దకు చేరుకుంటారు. ట్రాఫిక్ చిక్కులు తలెత్తకుండా పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో చేపట్టాల్సిన వ్యూహం, పార్టీ విజయం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఇన్‌చార్జ్ మంత్రి సూచిస్తారని మెట్టు తెలిపారు. అన్నీ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మంత్రి ఉషశ్రీ చరణ్ తో పాటు ఉమ్మడి జిల్లాల ఎంపీ అభ్యర్థులు, ఎమ్మెల్యేలు, పార్టీ అధ్యక్షులు, అబ్జర్వర్లు, ముఖ్య నాయకులు కూడా పాల్గొంటారన్నారు.



సిద్ధం చేస్తున్న సభావేదిక

కార్యకర్తల సమావేశానికి తరలిరండి

గుమ్మఘట్ట: రాయదుర్గం పట్టణంలో శనివారం జరిగే కార్యకర్తల సమావేశానికి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు భారీ ఎత్తున తరలిరావాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంతారెడ్డి ఓ ప్రకటనలో కోరారు.

ఉద్దేహాళ్‌లో గుడిసె దగ్ధం

బొమ్మనహాళ్: మండలంలోని ఉద్దేహాళ్‌లో పూరి గుడిసె, పశువుల పాక శుక్రవారం సాయంత్రం దగ్ధమైంది. ఉద్దేహాళ్ క్యాంపు కాలనీలో రోడ్డు వైపున గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో సమీపంలో ఉన్న సత్యనారాయణ పూరి గుడిసె, పశువుల పాక కాలిపోయాయి. స్థానికులు మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. గుడిసె, పశువుల పాకలోని వ్యవసాయ పనిముట్లు, సామగ్రి, తదితర వస్తువులు కాలిపోయాయి.

నేటి నుంచి ఎణ్ణే రంగనాథేశ్వర ఉత్సవాలు



ప్రత్యేక అలంకరణలో ఎణ్ణెరంగనాథేశ్వరస్వామి

బొమ్మనహాళ్: మండలంలోని గోవిందవాడలో వెలసిన ఎణ్ణే రంగనాథేశ్వరస్వామి (యన్నప్ప తాత) ఉత్సవాలు ఈనెల 9 నుంచి జరగనున్నాయి. ఎణ్ణె రంగనాథేశ్వరస్వామి (యన్నప్ప తాత) ఉత్సవాల్లో భాగంగా 9న ఉదయం 7: 30 నుంచి 10:30 గంటల వరకు స్వామికి గంగను తీసుకొచ్చి, గ్రామ వీధుల్లో పెద్ద ఎత్తున ఊరేగింపు ఉంటుంది. రుద్రాభిషేకం, మహామంగళ హారతి, ఆకుపూజ, రాత్రి 8 గంటలకు భజన తదితర పూజలు ఉంటాయి. 10న తెల్లవారుజామున 4 గంటల నుంచి 6: 25 గంటలకు పల్లకీ ఉత్సవం , అనంతరం ప్రత్యేక పూజలు, మహా మంగహారతి, అన్నదానం ఉంటాయి. సాయంత్రం 4 గంటల నుంచి 5:30 గంటల వరకు వైభవంగా ఎణ్ణెరంగనాథేశ్వరస్వామి రథోత్సవం జరుగుతుంది.

రాష్ట్ర స్థాయి రాతిదూలం లాడుగు పోటీలు : ఎణ్ణే రంగనాథేశ్వరస్వామి ఉత్సవాల్లో భాగంగా 11న ఉదయం 8 గంటలకు రాష్ట్ర స్థాయి రాతిదూలం లాగుడు పోటీలు జరగనున్నాయి. మొదటి బహుమతి రూ. 20 వేలు, రెండో బహుమతి రూ.15 వేలు, మూడో బహుమతి రూ.10 వేలు, నాల్గో బహుమతి రూ.8 వేలు, ఐదో బహుమతి రూ.4 వేలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. మండల స్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

కళ్యాణదుర్గం రూరల్: సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ తెలిపారు. శుక్రవారం మహిళా దినోత్సవం సందర్భంగా ఆర్డీఓ రాణీసుస్మితను సన్మానించారు.

కాలిపోయిన పశుగ్రాసం

గుమ్మఘట్ట: మండలంలోని రంగసముద్రం గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పశుగ్రాసం కాలిపోయింది. గ్రామానికి చెందిన సాములయ్య, గోవిందలకు చెందిన వేరుశనగ పొట్టు, మొక్కజొన్న సొప్ప కాలిపోవడంతో రూ.50వేల వరకు నష్టపోయారు.

తాగునీటి సమస్య పరిష్కారం

గుమ్మఘట్ట: మండలంలోని తాళ్లకెరలో తాగునీటి సమస్య పరిష్కారమైంది. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఇటీవల మూడు బోరు బావులు తవ్వించారు. నీరు సమృద్ధిగా పడింది. నీటి సమస్య పరిష్కారం కోసం కృషి చేసిన ఎంపీటీసీ పద్మ, నాయకుడు వీరభద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

రెండేసి ఓట్లపై విచారణ చేయాలని వినతి

వజ్రకరూరు: మండలంలోని పీసీ ప్యాపిలి పంచాయతీలో కొందరికి రెండేసి ఓట్లు ఉన్నాయని, దీనిపై విచారణ చేయాలని వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు ప్యాపిలి కిష్టయ్య, యువజన విభాగం ఉపాధ్యక్షుడు ప్యాపిలి వీరా, ఎస్టీసెల్ అధ్యక్షుడు చంద్రానాయక్, బీసీ సెల్ కార్యదర్శి ప్యాపిలి రమేష్, ఎస్సీసెల్ కార్యదర్శి భీమా తదితరులు కోరారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ మహమ్మద్ రఫీని కలిసి వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ పంచాయతీలోని బూత్ నంబర్లు 96,97,98,99లో ఇదే నియోజకవర్గంలో రెండు చోట్లా ఓట్లు కలిగి ఉన్నారని అన్నారు. కొందరు పీసీ ప్యాపిలిలో ఓటర్లుగా ఉంటూనే ఉరవకొండలోనూ ఓటర్లుగా ఉన్నారన్నారు. పీసీ ప్యాపిలి పంచాయతీకి చెందిన టీడీపీ ముఖ్యనాయకులు బొల్లినేని జయప్రకాష్, గోనుగుంట్ల నాగేంద్ర, తదితరులతో పాటు మరి కొందరు రెండు చోట్లా ఓటర్లుగా చెలామణి అవుతున్నారని అన్నారు.

చికిత్స పొందుతూ యువతి మృతి

గుమ్మఘట్ట: మండలంలోని నేత్రపల్లి గ్రామానికి చెందిన మాలశ్రీ (19) బళ్లారి విమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. పోలీసులు తెలిపిన మేరకు.. గ్రామానికి చెందిన తిమ్మరాయుడు, లక్ష్మీ దంపతుల కుమార్తె మాలశ్రీ బొమ్మక్కపల్లికి చెందిన అనిల్‌కుమార్ ప్రేమించుకున్నారు. పెళ్లికి అమ్మాయి కుటుంబ సభ్యులు నిరాకరించడంతో మనస్థాపానికి గురై, పురుగుల మందు తాగింది. కుటుంబ సభ్యులు ఆమెను మెరుగైన చికిత్స కోసం బళ్లారి ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. యువతి తండ్రి ఫిర్యాదుమేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.